# ఆధ్యాత్మిక ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరు

**కొడిమ్యాల, జూలై 05,(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్, కురుమ, యాదవ, రజక సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగురి నాగభూషణ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, వార్డు సభ్యుడు రమణ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు అర్షణపెల్లి సాయి సాగర్ రెడ్డి, నరేష్ రెడ్డి, నాంపెల్లి అనిల్, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 6.జూలై 2026
www.prajajyothinews.com
పేజీలు :10




# అనస్థీషియా వైద్యులు ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని

# అందిపుచ్చుకోవాలి

## – ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్

**కరీంనగర్ టౌన్ జులై 5 (ప్రజాజ్యోతి )**వైద్య రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా అనస్థీషియా వైద్యులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపర్చుకుంటూ, అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ (ఐఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యయన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శాస్త్రీయ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్ అన్నారు. విద్యానగర్‌లో జరిగిన ఈ శాస్త్రీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ అనస్థీషియా విభాగం ప్రతి శస్త్రచికిత్స విజయానికి వెన్నెముక లాంటిదని అన్నారు. రోగుల భద్రతే ప్రధాన లక్ష్యంగా వైద్యులు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతలు, చికిత్సా విధానాలను నేర్చుకుంటూ సేవలు అందించాలని సూచిం చారు. శాస్త్రీయ సదస్సులు వైద్యులకు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర అనుభవాలను పంచుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా

# భార్య వేధింపులు.. భర్త ఆత్మహత్య

ప్రేమించి పెళ్లి..చివరికి ప్రాణాలు కోల్పోయిన భర్త

భార్యపై బిఎన్ఎస్ 108 కింద కేసు నమోదు



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.

ముఖ్యఅతిథులుగా హాజరైన కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు.



## ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి అవగాహన కల్పించడమే లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జులై,5:ప్రజాజ్యోతి.** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఆదివారం వేములవాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న సిబ్బంది (బీఎల్ఏలు) వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని పేర్కొన్నారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన దాసరి శివ

**ంరామగిరి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు వెంటనే స్పందించి నిధులు విడుదల చేయడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు ప్రజల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబును వ్యక్తిగతంగా కలిసి బేగంపేట గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, మౌలిక వసతుల కొరత, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను దాసరి శివ అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలను ఓర్పుగా విన్న మంత్రి, అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాటు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. బేగంపేట గ్రామ ప్రజల తరఫున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మంజూరైన నిధులతో గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమై గ్రామ రూపురేఖలు మారేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**గంభీరావుపేట జూలై 5 (ప్రజా జ్యోతి);** పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ గంభీరావుపేట మండల కేంద్రానికి ఆదివారం విచ్చేసి వారు మాట్లాడుతూ, గో టు విలేజ్ 40 రోజులు విద్య ప్రాముఖ్యత కార్యక్రమం మాదిగ జాతిలో ఉన్న నీరక్షారాష్యత శాతన్ని తగ్గించి అందరూ చదువుకొని వర్గీకరణ ఫలాలు అందుకోవాలని కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలి జూలై 7 – మంగళవారం రోజున ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు గౌరవ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కు ఎమ్మార్పీఎస్ మరియు కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలకు సహకరించిన వివిధ కుల సంఘాల పెద్దలను,నాయకులను,ప్రజా పతినిధులను, ముక్యంగా వికలాంగులను అందరిని ఆహ్వానించి అందరికి సమక్షంలో జెండా ఆవిష్కరించలని, కోరారు. 32 సంవత్సరాలనుండి కేవలం ఒక్క మాదిగ సామాజిక వర్గ పోరాటానికి పరిమితం కాకుండా సమాజంలో జరిగిన ప్రతి ఉద్యమానికి మద్దత్తు ఇస్తూ మరియు అన్యాయాలను ఎదరుకొంటూ సబ్బండా వర్గాలకు జనాభా ధమాషా ప్రకారం అన్ని రంగాలలో సామాజిక న్యాయం దక్కాల్సిందే అని చెప్పిన ఏకైక ఉద్యమ నాయకుడు




గౌ కృష్ణ మాదిగ గారు కావున ఆయన చేసిన సేవలు మాదిగ సమాజం తో పాటు సబ్బండా వర్గాలకు అందినవి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో గంభీరావుపేట ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి, మాజీ ప్రధానకార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, మాజీ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్, శ్రీగాధ గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల పెద్ద బాబు, దమ్మన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు గుండెల్లి బాలరాజు, నాగంపేట్ గ్రామశాఖ అధ్యక్షులు పంగా బాలకృష్ణ,నాయకులు ఇరిగి పర్శరాములు,శనిగరపు శ్రీనివాస్, శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, ఇరిగి దేవరాజు,శనిగరపు వెంకటేష్, బండమిది సతీష్, నర్మాల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి:

### పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: పుల్కం రాజు

### సంప్రదాయ బోనాలతో తరలివచ్చిన మహిళలు..

### వేములవాడలో ఆధ్యాత్మిక శోభ

**వేములవాడ,జులై,5:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కుమ్మరి శిరీష--శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు వార్డు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ.. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెంది,



పట్టణంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక భక్తులు, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, ఏఎంసీ వైస్ చైర్మన్, కనికరపు. రాకేష్ , స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐతరాజుపల్లిలో దారి మైసమ్మ ప్రతిష్ఠాపన



**సుల్తానాబాద్ జులై 5 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, పట్నం కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దారిన వెళ్లే వాహనదారులు క్షేమంగా ప్రయాణించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, మంచి వర్షాలు కురవాలని సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మైసమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, యూనియన్ ప్రతినిధులు, ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు, కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగుల రాకేష్ ఎన్నిక



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 05 ప్రజా జ్యోతి;** చందపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగుల రాకేష్ ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు, పెద్దల సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగుల రాకేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువత ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. సంఘ పెద్దలు, సభ్యులు గంగుల రాకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో చందపల్లి మున్నూరు కాపు సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. “ఐక్యతే మన బలం… అభివృద్ధే మన లక్ష్యం” అనే నినాదంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సభ్యులు పిలుపునిచ్చారు.

## ముత్తారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ నిర్ధారణ శిబిరం




**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక, డిస్ట్రిక్ట్ 320+ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో మధుమేహ నిర్ధారణ, అవగాహన శిబిరం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 67 మందికి రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించి, మధుమేహం లక్షణాలు, నివారణ చర్యలు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగాల తిరుపతిరెడ్డి, కార్యదర్శి తాళ్ల మురళీకృష్ణ, ఖజాంచి వీరబోయిన సాయికుమార్, ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ హనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, రూరల్ సర్వీసెస్ ప్రోగ్రామ్ డీసీ కొమ్ము కరుణాకర్, ఉపాధ్యక్షుడు గొంటి కోటేశ్వరరావు, సభ్యులు బండి సంపత్, వీరబోయిన శ్రీకాంత్, దిడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్లు,భవన నిర్మాణాలకు నిధులు మంజూరు

### – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం.



**కోనరావుపేట,జులై .5(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలంలో సీసీ రోడ్లు,గ్రామ పంచాయితీ, విఓ సంఘ భవన నిర్మాణాలకు నిధులు మంజూర్యాయని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మానుక సత్యం, తెలిపారు. మండలంలోని నాగారం గ్రామంలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి 20లక్షలు, మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి 10లక్షలు, కోనరావుపేట గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి 17 లక్షల రూపాయలు, మల్కాపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 1 లక్ష 50 వేల రూపాయలు,మర్ధనపేట్ గ్రామానికి 15 సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనాయని తెలిపారు. మొత్తం నాలుగు గ్రామాలకు ఉపాధి హామీ పథకం ద్వారా భవన నిర్మాణాలకు, సీసీ రోడ్ల నిర్మాణాలకు 63 లక్షల 50 వేల రూపాయలు మంజూరైనాయని వాటికీ సంబందించిన ప్రోసిడింగ్ కాఫీలు ఆయా గ్రామాల సర్పంచ్ లకు నాయకులకు ఆదివారం రోజున అందజేశామని తెలిపారు,నిధుల మంజూరు కై కృషిచేసిన ప్రభుత్వ విఫ్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరం,నాగభూషణం,దేవరాజు,దీపిక మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి,కరెడ్ల రమేష్ రెడ్డి, రాస రవి, గోపాల్, లింబయ్య, కుంట శ్రీనివాస్, కార్తీక్,జి.శంకర్,సత్యం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య వేధింపులు.. భర్త ఆత్మహత్య

## ప్రేమించి పెళ్లి..చివరికి ప్రాణాలు కోల్పోయిన భర్త

## భార్యపై బిఎన్ఎస్ 108 కింద కేసు నమోదు



**కరీంనగర్ క్రైం,జులై 05,ప్రజాజ్యోతి:**కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వేధింపులను తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది.కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి తండ్రి కళ్యాణం రవి ఫిర్యాదు మేరకు ఆదివారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.తన కుమారుడు కళ్యాణం రాకేష్ (27) హైదరాబాద్‌కు చెందిన సంజనా అలియాస్ వర్ష (30)ను ప్రేమ వివాహం చేసుకుని తిగగుట్టపల్లి సరస్వతి నగర్‌లో నివాసం ఉంటున్నాడని తెలిపారు.వివాహం అనంతరం కొంతకాలంగా సంజనా అలియాస్ వర్ష,రాకేష్‌ను తల్లిదండ్రులను కలవకుండా ఫోన్‌లో మాట్లాడకుండా అడ్డుకోవడంతో పాటు మానసికంగా వేధింపులకు గురి చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.అలాగే బంగారు ఆభరణాలు తీసుకురావాలని ఒత్తిడి చేయడంతో పాటు పుట్టింటి వారితో సంబంధాలు కొనసాగించవద్దని వేధించేదని ఆరోపించారు.ఈ వేధింపులను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెందిన రాకేష్ శనివారం మధ్యాహ్నం తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు ఆధారంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ 108 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

### ఎస్సీ బాలుర వాస తి గృహాన్ని .ఆకస్మికంగా తనిఖీ చేసిన .సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి. ఎల్ .వెంకటస్వామి.



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .గల ఎస్సి బాలుర వసతిగృహాన్ని. గృహాన్ని మంథని సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి. ఎల్ . వెంకటస్వామి . ఆదివారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు .వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వార్డెన్.సత్యనారాయణ. సిబ్బంది శ్రీనివాస్ .రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చిత్ర పటాలకు కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకాలు



**తిమ్మాపూర్, జులై 5 ( ప్రజాజ్యోతి ):-**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా మంత్రి సీతక్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం,మంత్రి సీతక్క చొరవ,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సగం పెళ్లి సత్యనారాయణ కృషితో మానకొండూర్ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా రహదారుల నిర్మాణాలకు రూ.58 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనున్నదని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని మానకొండూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా మారబోతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, నుస్తులాపూర్, పోరండ్ల సింగిల్ విండో అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి, ఆత్మ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, సిరిగినేని కొండలరావు, పోలు రాము లక్ష్మణ్,మాచర్ల అంజయ్య, కంది చిన్న అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కేతిరెడ్డి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుగట్ల ఎల్లమ్మ ఆలయ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

### –ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నం మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు



**వేములవాడ,జులై, 5:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం ఎదుర ుగట్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నం మల్లేశం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లమ్మ ఆలయం, స్మశానవాటిక, బతుక మ్మ తేప్ప, కల్లు మండువా, వ్యవసాయ భూములకు వెళ్లే ఈ రహదారి చాలా సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్య ను గుర్తించి వెంటనే స్పందించి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించడం హర్షణీయమన్నారుఈ రోడ్డు మంజూరుకు కృషి చేసిన వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలతో పాటు రైతులు, భక్తులు, ప్రజాప్రతినిధులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

# నాగారం గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు

### – సర్పంచ్ అప్పాల నాగభూషణం



**కోనరావుపేట,5.జూలై(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం నాగారం గ్రామ అభివృద్ధికై 40 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు సర్పంచ్ అప్పాల నాగభూషణం తెలిపారు. నిధులు మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ,సర్పంచ్ అప్పాల నాగభూషణం,కు అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు మహిళా సంఘ వివో భవనానికి పది లక్షలు అలాగే సీసీ రోడ్డు నిర్మాణాలకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కొరకై నిధులు మంజూరుకి కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి చేపూరి గంగాధర్ గుప్తా, మండల ఉపాధ్యక్షులు బొమ్మన భాస్కరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బాసు జనార్ధన్, వార్డు సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో కౌలు రైతులు, వ్యవసాయ కూలీల భరోసా ఎక్కడ?



**ఇల్లందకుంట, జూలై 5 (ప్రజా జ్యోతి):** ఎన్నికల హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, వ్యవసాయ కూలీలను మోసం చేస్తోందని సీపీఎం ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము ఆరోపించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు రూ.15 వేల భరోసా అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు.కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు లేకపోవడంతో పంట రుణాలు, పంట బీమా, నష్టపరిహారం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పనిదినాలు తగ్గడం, పెరుగుతున్న ధరలు, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం, ఉపాధి హామీ పనుల్లో జాప్యం కారణంగా గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు కల్పించి రైతు భరోసా, పంట రుణా లు, పంట బీమా, పంట నష్టపరి హారం అందేలా చర్యలు తీసుకోవాల ని, వ్యవసాయ కూలీలకు కనీస వేత నాలను అమలు చేసి ఏడాది పొడ వునా ఉపాధి అవకాశాలు కల్పించా లని డిమాండ్ చేశారు. హామీల అ మ లు ంలో ప్రభుత్వం విఫలమైతే గ్రామ గ్రామాన ప్రజలను సమీకరి ంచి సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆరోగ్య సమస్యలతో మనస్తాపం.. గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**వీణవంక, జూలై 5 (ప్రజాజ్యోతి)**వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పూధరి తిరుపతి (55), గౌడ్, గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపానికి గురై గడ్డి మందు సేవించిన ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, పూధరి తిరుపతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మానసిక ఆందోళనకు గురయ్యాడు. ఈ క్రమంలో జూలై 1వ తేదీ సాయంత్రం గడ్డి మందు సేవించాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జమ్మికుంటలోని శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమించ డంతో మెరుగైన చికిత్స అందించినప్పటికీ ఆదివారం (జూలై 5) ఉదయం 5.06 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి భార్య పూధరి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## వేములవాడ పట్టణంలో నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జులై,5:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో కోడం శ్రీనివాస్ మరియు కోయల్ కారి మస్తాన్ నూతన గృహ ప్రవేశ మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ శుభకార్యానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహ యజమానులు కోడం శ్రీనివాస్, కోయల్ కారి మస్తాన్ దంపతులకు చైర్మన్ పుల్కం రాజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురాం ోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట లహరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని గృహ యజమానులకు శు భాకాంక్షలు తెలిపారు..

## మంథని ఎస్ ఐ గా సందీప్ కుమార్



**మంథని, జూలై 05 (ప్రజాజ్యోతి):** మంథని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సందీప్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన రమేష్ గత కొద్దిరోజుల క్రితం బదిలీపై వెళ్లాడు. దీంతో కొమురం భీం అసిఫాబాద్ జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ లో వేకెన్సీ రిజర్వును ఉన్న సందీప్ కుమార్ మంథని ఎస్ ఐ గా బదలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

## మృతుల కుటుంబాలకు. మాజీ. ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. పరామర్శ.



**కాల్వశ్రీరాంపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి)** కాలువ శ్రీరాంపూర్ మండలం సహకార బ్యాంకు మేనేజర్ కరుణశ్రీ ల మామ .ఇటీవల యాక్సిడెంట్ లో మృతి చెందాడు. మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని. కర్కాల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ సెగ్గం పిచ్చయ్య. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుల కుటుంబాలను. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఆదివారం రోజున పరామర్శించి. సంతాపం వెలబుచ్చారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ.మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు. ఎండి. రహీమ్ ఖాన్. ఓదెల దేవస్థానం కమిటీ డైరెక్టర్ శ్రావణ్ కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రావు. బైరి రవి గౌడ్.తదితరులు ఉన్నారు.

## బిఎల్ఓ ల పనితీరును పరిశీలించినా అడిషనల్ కలెక్టర్



**తిమ్మాపూర్, జులై 5( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో అడి షనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి పలు గ్రామాల్లో పర్యటించారు.వాగేశ్వరి కళాశాలలో బ్యాంక్ ఎగ్జామ్ ను పరిశీలించి రామకృష్ణ కాలనీలో సర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోల పనితీరును ఆయన పరిశీలించారు.రామకృష్ణ కాలనీలో ఇంటిగ్రేటెడ్ గోదాములను ఆయన పరిశీలించారు.ఎమ్మార్వో కర్ర శ్రీనివాసరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.

ముఖ్యఅథీతులుగా హాజరైన కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు.

దప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య నెత్తిన భోనాలతో అమ్మవారి ఆలయం చేరుకున్న మహిళలు.







**కరీంనగర్ కార్పొరేషన్, జులై 5(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్, రామచంద్రపూర్ కాలనీలలో ఆదివారం 'శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాలు' అత్యంత వైభవంగా జరిగాయి. భగత్‌నగర్‌లోని పట్టణ ముదిరాజ్ సంఘం, అలాగే రామచంద్రపూర్ కాలనీలోని హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భోనాల మహోత్సవంతో నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై భోనాలతో ముస్తాబై ర్యాలీగా పెద్దమ్మ తల్లి దేవాలయానికి బయలుదేరారు. డప్పుచప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ భోనాల జాతర అంగరంగ వైభవంగా సాగింది. అత్యంత వైభవంగా సాగిన పెద్దమ్మ తల్లి భోనాల మహోత్సవంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్వయంగా నెత్తిన భోనమెత్తి మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం భగత్ నగర్ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని, రామచంద్రపూర్ కాలనీ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ప్రతి ఏటా నగరంలో పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, రామచంద్రపూర్ కాలనీలోని హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుల దైవం అయిన పెద్దమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా సాగుతుందని తెలిపారు. చిన్నారులు, మహిళలు, యువతి యువకులు భక్తి శ్రద్ధలతో భోనాలతో అమ్మవారిని దర్శించి... సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బోనాల జాతర సందర్భంగా పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నామని తెలిపారు. నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. పెద్దమ్మ తల్లి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ నగర ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు,43వ డివిజన్ కారొ ్పరేటర్ పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్,41వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి రేణుక-శ్రీనివాస్,భగత్ నగర్, హస్నాపూర్ ముదిరాజ్ సంఘ పెద్దలు కొలకాని నర్సయ ్య,పండుగ నాగరాజు,ఏంద్ర శ్రీనివాస్,జెట్టి బాలయ్య ,కుంభం మల్లయ్య, మ్యాకల తిరుపతి,జడిగాల రాజయ్య,ఇట్టవేణి భద్రయ్య,కుంభం అనీల్ కుమార్, కొలగని, పెద్ద మ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

### -సబ్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్




**చిగురు మామిడి/జులై 05, ప్రజా జ్యోతి,** మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలకు కారణం కావొద్దని, ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చిగురుమామిడి సబ్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మైనర్లు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం లేదా తీవ్రంగా గాయపడటం, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారికి వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.మైనర్లకు లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనం ఇచ్చినట్లు గుర్తిస్తే, వాహన యజమానిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని స్పష్టం చేశారు.నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, తప్పుడు నంబర్లు కలిగి ఉండటం, శబ్ద కాలుష్యం కలిగించేలా సైలెన్సర్లను మార్చుకున్న వాహనదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే 'చీటింగ్' కేసులు నమోదు చేస్తామన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటివి ప్రాణాపాయమని, వీటి వల్ల జైలు శిక్షతో పాటు జరిమానాలు విధిస్తామని తెలిపారు.ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఎస్సై జగదీశ్వర్ కోరారు.

## ధర్మారం లో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

**కోరుట్ల రూరల్,జూలై 5,(ప్రజా జ్యోతి).** కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన బోండ్ల సుమ గారి ఇందిరమ్మ నూతన గృహప్రవేశ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ధర్మారం గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.అనంతరం కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం ఎంతో ఆనందదాయకమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆ యన పేర్కొన్నారు.ఈ కార ్యక్రమంలో ఎం.పీ.టి.సి సుభాష్ రెడ్డి, లింగారెడ్డి, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొని బోండ్ల సుమ కుటుంబ సభ్యులకు అభినం దనలు తెలియజేసి, నూతన గృహంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



## రేకుల షెడ్డు కూల్చివేత: ముగ్గురిపై కేసు నమోదు

**బీర్‌పూర్, జూలై 5 (ప్రజా జ్యోతి):** రేకుల షెడ్డును అక్రమంగా కూల్చివేసిన ఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు బీర్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. నర్సింహులపల్లి గ్రామానికి చెందిన భోగ సత్తన్న తండ్రి కిష్టయ్య కు చెందిన రేకుల షెడ్డును, 05, జూలై, సోమవారం ధ్యావనపల్లి గంగాధర్ మరియు అతని ఇద్దరు కొడుకులైన ధ్యావనపల్లి గణేష్, రాజేందర్ కలిసి వారి ట్రాక్టర్ డోజర్‌తో కూల్చివేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ రాజు పేర్కొన్నారు.

